297) కర్ణాటక దేవగాంధారి

ప॥ అతి రాజసపు దొరవైన నిన్నును। సతమైన నేనిట్టె సాధించవచ్చునా॥

చ॥ వెడగు నీ సుద్దులెల్ల వీనుల వినుటగాక। నొడిగి నిన్నవి నే మానుపవచ్చునా।
కడగిన చేతలెల్ల కన్నుల జూచుటగాక। అడచి నీతో నౌ గాదనవచ్చునా॥

చ॥ పచ్చినీ గుణములకు పరిణామించుటగాక।కెచ్చురేగి బొమ్మల జంకించవచ్చునా।
తచ్చిన నీయెమ్మెలకు దలవంచు కొంటగాక। వొచ్చమని నిన్ను మెచ్చకుండ వచ్చునా॥

చ॥ దక్కిన నీకౌగిటను తనివి నొందుటగాక। చక్కని నిన్ను నే గొసరవచ్చునా।
అక్కున శ్రీవేంకటేశ అలమేలు మంగనేను। యెక్కువ నీరతులివి యెంచవచ్చునా॥